# దావీదు గుడారము

## అన్నిటికి కుదురుబాటు కాలములు

*(Act 3:21)* అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియై యుండుట ఆవశ్యకము.

## ఆమోసు ప్రవక్త ప్రవచించిన రీతిగా

*Amo 9:11* పడిపోయిన దావీదు గుడారమును ఆ దినమున నేను లేవనెత్తి దాని గోడను బాగుచేసి దాని పోయిన చోట్లను బాగుచేసి, ఎదోము శేషమును నా నామము ధరించిన అన్యజనులనందరిని నా జనులు స్వతంత్రించుకొనునట్లు
*12* పూర్వపురీతిగా దానిని మరల కట్టుదును; ఈలాగు జరి గించు యెహోవా వాక్కు ఇదే.

## అపొస్తలుల సమావేశములో యాకోబు చెప్పిన మాట

*Act 15:16 - 18*
ఆ తరువాత నేను తిరిగి వచ్చెదను; మనుష్యులలో కడమవారును నా నామము ఎవరికి పెట్టబడెనో ఆ సమస్తమైన అన్యజనులును ప్రభువును వెదకునట్లు
*17* పడిపోయిన దావీదు గుడారమును తిరిగి కట్టెదను దాని పాడైనవాటిని తిరిగి కట్టి దానిని నిలువబెట్టెదనని అనాదికాలమునుండి ఈ సంగతులను తెలియ
*18* పరచిన ప్రభువు సెలవిచ్చుచున్నాడు అని వ్రాయబడియున్నది.

## - పడిపోయిన దావీదు గుడారము

దావీదు మందసముకొరకు సీయోను పర్వతముపై ఒక గుడారము కటించెను.

*1 దిన 15 : 1*

దావీదు తనకొరకు దావీదుపురమందు ఇండ్లు... కట్టించెను; దేవుని మందస మునకు ఒక స్థలమును సిద్ధపరచి, దానిమీద గుడారమొకటి వేయించెను.

సౌలు పరిపాలనలో మందసమును వెతకలేదు కానీ దావీదు దేవుని హృదయానుసారుడు మందసము వెతకి యెరూషలేములోనికి తెచ్చెను.

## - మందసము క్రీస్తునకు సాదృశ్యము

## - శరీరాను సారమైన పరిపాలన మందసమును వెతకదు.

*1* . *10* ఆజ్ఞల పలకలు

*2* . చిగురించిన ఆరోను చేతి కర్ర

*3* . మరుగుచేయబడిన మన్నా

*1* . *10* ఆజ్ఞల పలకలు *:* మొదటి పది అజ్ఞాల పలుకలు పగిలిపోగా , రెండవ పలుకలు మందసములో పెట్టబడినవి.

ఇది క్రీస్తుని ద్వారా వచ్చిన నూతన నిబంధనకు సాదృశ్యము

***(Jer 31:33)*** ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే.

## *2* . చిగురించిన ఆరోను చేతి కర్ర:

పునరుద్ధానము జీవము నేనే అన్న క్రీస్తుకు సాదృశ్యము

యోహాను *11 : 25*
అందుకు యేసుపునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చని పోయినను బ్రదుకును;

## *3* . మరుగు చేయబడిన మన్నా:

మనకొరకు పంపబడిన జీవాహారమైన క్రీస్తునకు సాదృశ్యము

యోహాను *6 : 31 - 32*

*31* భుజించు టకు పరలోకమునుండి ఆయన ఆహారము వారికి అను గ్రహించెను అని వ్రాయబడినట్టు మన పితరులు అరణ్యములో మన్నాను భుజించిరని ఆయనతో చెప్పిరి.

*32* కాబట్టి యేసుపరలోకమునుండి వచ్చు ఆహారము మోషే మీకియ్యలేదు, నా తండ్రియే పరలోకమునుండి వచ్చు నిజమైన ఆహారము మీకను గ్రహించుచున్నాడు.

జయించు వారికిచ్చు దూతల ఆహరం అనగా పరలోకము నుండి వచ్చిన దాచి పెట్టబడిన వాక్యం.

*(Rev 2:17)* సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింప నిత్తును. మరియు అతనికి తెల్లరాతినిత్తును; ఆ రాతిమీద చెక్కబడిన యొక క్రొత్తపేరుండును; పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు.

4. మందసము దేవుని పరిపాలనకు, అధికారమునకు సాదృశ్యము

*(Psa 99:1)* యెహోవా రాజ్యము చేయుచున్నాడు జనములు వణకును ఆయన కెరూబులమీద ఆసీనుడై యున్నాడు భూమి కదలును.

- యెహోవా రాజ్యము చేయుచున్నాడు
- ఆయన కెరూబుల మీద ఆసీనుడై యున్నాడు

- సముద్రము నిమ్మళించును
- గాలి ఆయన గద్దింపునకు ఆగి పోవును
- మరణము ఆయనమాట ఆలకించును

>మందసమును దావీదు గుడారమునకు తెచ్చుట ఉజ్జీవమునకు సాదృశ్యము

>సంఘము అటువంటి ఉజ్జీవమును చూడవలసి వున్నది.

ఉజ్జీవము దేవుని పద్ధతిలో, దేవుని సమయములో వచ్చును, మొదటిసారి మందసమును తెచ్చునపుడు 5 తప్పులు చేసారు.

1 . మందసమును ఉంచుటకు స్థలమును సిద్ధ పరచలేదు.
2 . వాయిద్యములు వాయించువారు, పాటలు పాడువారు సిద్ధపడలేదు.
3 . యాజకులు సిద్ధపడలేదు.
4 . దైవికమైన పద్ధతిలో మోయలేదు.
5 . శరీరం మందసమును తాకినది.

## *1* . మందసమును ఉంచుటకు స్థలమును సిద్ధ పరచలేదు.

*1Ch 15:13* ఇంతకుముందు మీరు ఇశ్రా యేలీయుల దేవుడైన యెహోవా మందసమును మోయక యుండుటచేతను, మనము మన దేవుడైన యెహోవా యొద్ద విధినిబట్టి విచారణచేయకుండుటచేతను, ఆయన మనలో నాశనము కలుగజేసెను; కావున ఇప్పుడు మీరును మీవారును మిమ్మును మీరు ప్రతిష్ఠించుకొని, నేను ఆ మందసమునకు సిద్ధపరచిన స్థలమునకు దాని తేవలెను.

- సంఘము మందసమును ఉంచుటకు తమ హృదయములను సిద్ధపరచవలసి యున్నది.

- ఇదివరకు మందసమును మోయలేదు కనుక యెహోవా విధులను విచారణ చెయ్యలేదు కనుక.

## *2* . పాడువారు, వాయిద్యములు వాయించువారు వారినివారు పరిశుద్ధ పరచుకోలేదు.

*1 దిన 13 : 8*
దావీదును ఇశ్రాయేలీయులందరును తమ పూర్ణ శక్తితో దేవుని సన్నిధిని పాటలు పాడుచు, సితారాలను స్వరమండలములను తంబురలను తాళములను వాయించుచు బూరలు ఊదుచుండిరి.

> తమ పూర్ణశక్తితో దేవుని సన్నిధిని పాటలు పాడిరి
> మోషేకు దేవుడు ఇచ్చిన పద్ధతిలో తేకుండా తమదైన శైలిలో తెచ్చుటకు ప్రయతించిరి.

పాటలు పాడువారు, వాయిద్యములు వాయించువారు పరిశుభ్ర పరచుట అనగా ప్రత్యేకించబడుట.

> ఉజ్జివమును తేవాలని మనిషి ప్రయాస.
> మానవ తపన
> దేవుని చిత్తానుసార మైన పద్ధతి తప్పినది.

## *3* . యాజకులు పరిశుద్ధ పరచుకోలేదు.

*1 దిన 15 : 13*

*1Ch 15:13* ఇంతకుముందు మీరు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మందసమును మోయక యుండుటచేతను, మనము మన దేవుడైన యెహోవా యొద్ద విధినిబట్టి విచారణచేయకుండుటచేతను, ఆయన మనలో నాశనము కలుగజేసెను; కావున ఇప్పుడు మీరును మీవారును మిమ్మును మీరు ప్రతిష్ఠించుకొని, నేను ఆ మందసమునకు సిద్ధపరచిన స్థలమునకు దాని తేవలెను.

> యాజకుని అర్పణ గుమ్మము వద్ద చల్లించాలి
> యొర్ధను నది వద్ద మొదట యాజకుని పాదములు నీటిలోకి దిగవలెను.

## *4* . దైవిక పద్ధతిన కాక ఎద్దుల బండిపై మందసమును మోపెను.

*(1Ch 13:7)* వారు దేవుని మందసమును ఒక క్రొత్త బండిమీద ఎక్కించి, అబీనాదాబు ఇంటనుండి తీసికొనివచ్చిరి; ఉజ్జాయును అహ్యోయును బండిని తోలిరి.

> దేవుని వాక్యమునకు విరుద్ధముగా
> మందసము లేవీయుల భుజములపై ఉండవలెను
> మనుషులు దేవుని ప్రసన్నతను వారి పద్ధతిలో తెచ్చుటకు ప్రయత్నించిరి.

## *5* . శరీరం మందసమును ముట్టుట:

*1 దిన 13 : 9 - 10*
*1Ch 13:9* వారు కీదోను కళ్లమునొద్దకు వచ్చినప్పుడు ఎడ్లకు కాలు జారినందున మందసమును పట్టుకొనవలెనని ఉజ్జా చేయిచాపగా

*1Ch 13:10* యెహోవా కోపము అతనిమీద రగులుకొనెను, అతడు తన చేయి మందసము నొద్దకు చాపగా ఆయన అతని మొత్తెను గనుక అతడు అక్కడనే దేవుని సన్నిధిని చనిపోయెను.

> శరీరం దేవుని పనిలో ఎప్పుడైతే కనపడుతుందో ఉజ్జీవం ఆగిపోతుంది

> ఇది సాదృశ్యము మార్చుటయే

> మోషే రెండు మార్లు బండను కొట్టెను ఉగ్రతకు లోనయినాడు, అనగా క్రీస్తు రెండుమార్లు సిలువ వెయ్యబడవలెనని సాదృశ్యము.

## ఉజ్జీవము ఇంటి నుండి ప్రారంభము కావలెను

> మందసము ఓబేదు ఎదోము ఇంటికి చేరెను

> ఇతను కోరహు సంతతికి చెందిన లేవీయుడు

> తన ఇంటి ద్వారములు తెరచెను

> ఉజ్జీవము క్రైస్తవ గృహాలలో ప్రారంభము కావలెను. *( మలాకి 4 : 5 - 6 )*

> మూడు నెలలు ఆయిల్లు ఆశీర్వదించ బడెను.

> చుట్టు ప్రక్కల వారిని కలవర పరచిన ఆశీర్వాదం.

## దైవిక రీతిలో ఉజ్జీవము

*1* . మందసము మూడు నెలలు ఓబేదు ఎదోము ఇంట నుండగా దావీదు మందసమునకు స్థలము సిద్ధ పరచెను.

*1 దిన 15 : 1 , 12 - 13*

> దావీదు సంఘమునకు సాదృశ్యము, *( తెర లేని మందసము సంఘము)*

> సంఘము దేవుని మార్గములకు తమ హృదయములను సిద్ధపరచు కోవాలి

*2* . దావీదు లేవీయులను వాయిద్యకారులను నియమించెను.

*1 దిన 15 : 16*

> సంఘములో దైవికమైన ఆరాధన రావలసి యున్నది.

> లోకాను సారమైన సంగీతం నుంచి బయటకు రావలసి యున్నది.

*3* . లేవీయులు యాజకులు పరిశుద్ధ పరచుకొనిరి.

*1 దిన 15 : 14*

*4* . దైవిక రీతిలో మోషే ఆజ్ఞ ఇచ్చిన రీతిగా భుజములపై మందసమును మోసిరి.

*1 దిన 15 : 15*

*5* . శరీరము కనపడ కుండా మందసమును దావీదు తిరిగి తెచ్చెను.

*2 సమూయేలు 6 : 12*

సీయోనుపై మందసము నిలుపుట క్రీస్తు స్వరూప్యములోనికి మార్చబడుటయే, మందసము సీయోను పర్వతముపై నిలుపగా ఇశ్రాయేలీయులు విశ్రాంతిని చూసిరి